# నేడు కొడంగల్‌కు మంత్రి కెటిఆర్ రాక

**కొడంగల్,నవంబర్ 8ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్ గురువారం రానున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొడంగల్ అసెంబ్లీ-72 స్దానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్దిగా పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు సందర్బంగా మంత్రి కేటీఆర్‌కు రానున్నట్లు తెలిపారు.పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయ సమీపం నుంచి నిర్వహిస్తున్న భారీ రా ్యలీలో మంత్రి కేటీఆర్, మంత్రి మహేందర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు.అనంతరం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో రోడ్‌షోలో కార్యకర్తలు,ప్రజలను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ప్రసంగించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.అక్కడి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్దిగా పట ్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# అక్రమ మద్యం, డబ్బులు తరలించకుండా సరిహద్దు రాష్ట్రాల అధికారులు సహకరించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి**



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 08, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా అక్రమంగా మద్యం, డబ్బులు తరలించకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి కర్ణాటక రాష్ట్ర కలబురిగి కలెక్టర్, ఎస్పీ లను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి కర్ణాటక రాష్ట్ర కలబురిగి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్లు ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట జిల్లాలలో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 7 కర్ణాటక రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం, డబ్బులు తరలించకుండా సహకారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, గతంలో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో 7 చెక్ పోస్టుల వద్ద ఎలాంటి అక్రమ తరలింపులు జరగకుండా పటిష్టమైన నిఘా చేపట్టి సహకరించడం జరిగిందని గుర్తు చేశారు. అదేతీరుగా తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కర్ణాటక బార్డర్ చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసి మద్యం డబ్బులు గంజాయి తరలించకుండ కలబురిగి కలెక్టర్, ఎస్పీలు సహకరించాలని కోరారు. కలబురిగి కలెక్టర్ మాట్లాడుతూ, తమ ప్రాంతం నుంచి మద్యం, డబ్బు, గంజాయి తరలంచకుండా చెక్‌పోస్ట్ ల వద్ద 24 గంటల గట్టి నిఘా ఏర్పాటు చేసి కూబింగ్ నిర్వహించి సహకరించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున జిల్లాలోని వికారాబాద్, తాండూర్, పరిగి, కొడంగల్ నియోజక వర్గాలకు సంబంధించిన కొత్త ఓటరు గుర్తింపు కార్డులు 1.20 లక్షలు వేగవంతంగా పంపిణీ చేయాలని అన్నారు. ఈనెల 20 లోగా ఓటర్లు అందరికీ ఎపిక్ కార్డులు అందజేసేందుకు రెవె న్యూ అధికారుల సహకారంతో వేగవంతంగా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో యంసిసి నోడల్ అధికారి కృష్ణన్, నోడల్ అధికారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా జాతీయ పార్టీల నామినేషన్లు

- భారీ జన సమీకరణ చేసిన బీజేపీ - కాంగ్రెస్‌లు
- తమ తమ పార్టీల తరుపున నామినేషన్లు వేసిన అందెబాబయ్య, వీర్లపల్లి శంకర్‌లు
- బిజెపి అభ్యర్థికి మద్దతుగా అస్సాం మాజీ సీఎం, కేంద్ర మంత్రి సర్బానంద సోనావల్ హాజరు
- కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ, తదితరులు

**షాద్‌నగర్, నవంబర్ 8, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రచారాలు రోజు రోజుకు తారస్థాయికి చేరుకుంటున్నాయి. నియోజకవర్గం మొత్తం పూర్తిగా ప్రచారాలతో హోరెత్తిపోతుంది. నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో మంగళవారం అధికార పార్టీ అభ్యర్థి అంజయ్యయాదవ్ నామినేషన్ వేయగా బుధవారం జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు వీర్లపల్లి శంకర్, అందెబాబయ్యలు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు.

**మొదటగా బీజేపీ అభ్యర్థి...**

బీజేపీ అభ్యర్థిగా మొదటగా అందెబాబయ్య నామినేషన్ వేశారు. అంతకు ముందు పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్ నుంచి పాతజాతీయ రహదారి వెంట ఫరూఖ్‌నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణ ముఖ్యకూడలీలోని అంబేద్కర్ విగ్రహానికి అందెబాబయ్య, బీజేపీ నాయకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే సమయంలో బాబయ్యకు మద్దతుగా అస్సాం మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి సర్బానంద సోనావల్ హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు బాణసంచాలు కాల్చుతూ సంబరాలు జరుపుకుంటూ ర్యాలీగా ముందుకు వెళ్లారు. పోలీసులు పకడ్బంది చర్యలు చేపట్టడంతో ర్యాలీని స్థానిక వెంకటేశ్వర దేవాలయం వరకే అనుమతించడంతో అక్కడి నుంచి అందెబాబయ్య నామినేషన్ కేంద్రానికి అస్సాం మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి సర్బానంద సోనావల్, రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు భూపాలచారిలతో కలిసి చేరుకొని బీజేపీ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్దకు చేరుకున్న అందెబాబయ్య స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వారికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ పాలనలో అంత అవినీతి జరిగిందని, ఆ పార్టీని నమ్మే పరిస్థితి ప్రజలులేని, వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని ఆయన అన్నారు. ఖచ్చితంగా బీజేపీ పార్టీ గెలుస్తుందని, రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా అస్సాం మాజీ ముఖ్యమంత్రి సర్బానంద సోనావర్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోడీతోనే దేశాభివృద్ధి జరుగుతుందని, అదేవిధంగా రాష్ట్రంలో నడుస్తున్న కుటుంబ పాలనను తరిమికొట్టాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అందుకు ప్రజలు బీజేపీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.



బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న అందెబాబయ్య.

**కాంగ్రెస్ సత్తా చాటిన వీర్లపల్లి శంకర్**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి తరలిన వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంపై తన పట్టు ఎంత ఉందో ప్రతిపక్ష పార్టీలకు తెలిసేలా భారీ జన సమీకరణతో ర్యాలీ నిర్వహించి తన సత్తా చాటారు. సుమారు 25 వేల మందితో వేలాది అభిమానులు, వందలాది కార్యకర్తలతో విజయోత్సవ ర్యాలీని తలపించేలా నిర్వహించిన ర్యాలీతో ఆయన నామినేషన్‌కు తరలి వెళ్లారు. పట్టణంలోని స్థానిక పరిగిరోడ్డు ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ షాద్‌నగర్ పురవీధుల వెంట వెళ్లారు. అందులో భాగంగా పట్టణ ముఖ్యకూడలీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీ అసంతం అభిమానులు, కార్యకర్తలు బాణసంచాలు కాల్చుతూ ఆటపాటలతో డప్పువాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటు నామినేషన్ కేంద్రానికి తరలి వెళ్లారు. వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డిలు తదితరులు భారీ జనసమీకరణతో ర్యాలీకి తరలి వచ్చారు. కనివిని ఎరుగని విధంగా అశేష జనసమూహంతో షాద్‌నగర్ పట్టణం పూర్తిగా కాంగ్రెస్‌మయమైపోయింది. అనంతరం నామినేషన్ వేయడానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, మాజీ ఎంపీటీసీ సిద్దార్థలతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న వీర్లపల్లి శంకర్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. అనంతరం నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అధికార పార్టీ నియంతృత్వ పాలనపై ప్రజలు విసిగిపోయారని ఆయన అన్నారు. నేడు వచ్చిన ఆశేష జనసమూహామే అందుకు నిదర్శనంగా కనిపిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... అధికార పార్టీ నియంత పాలనను ప్రజలు బాహటంగానే వ్యతిరేకిస్తున్నారని, స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపు వస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయమని, కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. అనంతరం వీర్లపల్లి శంకర్ నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న వీర్లపల్లి శంకర్.

# శామీర్‌పేటలో ఘనంగా శ్రీరేణుకాఎల్లమ్మ బోనాల పండుగ



శామీర్‌పేట నుంచి ఊరేగింపుగా బోనాలతో అమ్మవారి ఆలయంకు వెళుతున్న మహిళలు, భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త**

శామీర్‌పేటలో శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాల పండుగను ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. బుధవారం శామీర్‌పేటలోని గౌడసంఘం వారి ఆధ్వర్యంలో శ్రీరేణుకా ఎల్లమ్మ బోనాల పండుగ ఘనంగ జరిగింది. శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం 6వ వార్షికోత్సవం సందర్భంగ మంగళవారం అమ్మవారి కల్యాణం, బుధవారం బోనాల పండుగను ఘనంగ నిర్వహించారు. బుధవారం సాయంత్రం శామీర్‌పేట గ్రామం నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగ వెళుతూ శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఒగ్గు వారి డోలు చపుడు, శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు కొనసాగింది. అమ్మవారి పండుగ సందర్భంగ ఆలయం వద్ద భక్తులతో ప్రాంగణం అంతా కిటకిటలాడింది. శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు ఘనంగ జరిగాయి. రాత్రికి శామీర్‌పేట నుంచి ఫలహారం బండి ఊరేగింపుగా శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వరకు నిర్వహించి పూజలు చేశారు.

# కొడంగల్‌లో జంపింగ్ జపాంగ్‌ల జోరు



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



కాంగ్రేస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలు

**కొడంగల్,నవంబర్ 8ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల వేళా కొడంగల్ నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణీ నాయకులు,కార్యకర్తలు కండువాలు మారుస్తు పార్టీల్లో జంపింగ్ జపాంగ్‌ల జోరు కొనసాగుతుంది.ప్రధానంగా కాంగ్రేస్,బీఆర్ఎస్ పార్టీల్లో రోజు రోజుకు చేరికల పరంపర ఊపందుకుంది.బుధవారం కోస్గి మండలంలో పర్యటించిన కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో 15,16 వార్డులకు సంబందించిన 150 కుటుంబాలతో పాటు మద్దూ ర్,దుద్యాల మండలంల్లోని పల్లెర్ల,ఆలేడ్ గ్రామాలకు చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రేస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ క్రమంలోపార్టీలో చేరిన వారికి కాంగ్రేస్ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించారు.అదే సమయంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాత కొడంగల్ తండా యువకులు,దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామాలకు చెందిన 150 మంది కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలతో ఎమెమ్మెల్యే నరేందర్‌రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

**-మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి,నక్క ప్రభాకర్‌గౌడ్‌ల సమక్షంలో చేరిక**



మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్రనాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జి.వేణుగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలం నుంచి పలువురు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుదవారం శామీర్‌పేటలోని ఎన్‌పిజిలో పలువురు మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వంగ లక్ష్మారెడ్డి, శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ వైస్ఎంపిపి వి.లక్ష్మినారాయణ, ఉప్పరిపల్లి గ్రామ మాజీ సర్పంచు రాంచందర్, పొన్నాల్ గ్రామ సర్పంచు బి.సుకన్యసత్యనారాయణగౌడ్,మాజీ ఎంపిటిసి బి.సత్యనారాయణగౌడ్, బ్రహ్మాచారి, బాలకృష్ణ, కర్కపట్ల రాము, మైనబోయిన రాము,పెంటని బాబు,ఎడ్ల అంజిరెడ్డి, పలువురు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, మేడ్చల్‌లో కాంగ్రెస్ విజయం తధ్యమని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి తీరుపై ప్రజల్లో విరక్తి వస్తుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్ గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, బిక్షపతి,అంజనేయులు,కుమార్,రమేశ్, పాండు, పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు

**-మంత్రి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**కొడంగల్,నవంబర్ 8ప్రభాతవార్త**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతున్నాయని,మరోసారి సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని చిట్లపల్లి,ఖాజాఅహ్మద్‌పల్లి గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తెలంగాణాలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని పేర్కొన్నారు.రైతులకు 24 గంటల కరెంటు,రైతుబంధు,రైతుభీమా,ఇంటింటికి తాగునీరు,కళ్యాణలక్ష్మి,పింఛన్‌లు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కొడంగల్ వెనుకబాటుకు గురైందని,తాను ఎమ్మెల్యేగా 5 ఏళ్ళ కాలంలో నిత్యం గ్రామాల్లో పర్యటిస్తు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాని,కరోనా సమయంలో తాను కరోనా బారిన పడినా లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించానని గుర్తు చేశారు.కాంగ్రేస్ నాయకులు పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఎన్నడూ గ్రామాల్లో పర్యటించ లేదని,కేవలం ఎన్నికలప్పుడే వస్తు మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.వారెంటీ లేని ఆరు గ్యారెంటీలు అంటూ మరోసారి మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రేస్ నాయకులను ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.పక్కనే అధికారంలో ఉన్న కర్నాటక రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.నరేందర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్దిలో కొడంగల్ అగ్రస్దానంలో నిలిచేలా కృషి చేస్తాడన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,సీనియర్ న్యాయవాది మధుసుదన్‌రెడ్డి,అన్నారం సత్యానారాయణరెడ్డి, సర్పంచ్‌లు కాశప్ప,గోవిందు,ల్యాగల హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# సేవకుడే నాయకుడంటున్న కెఎల్ఆర్

- -కాంగ్రేస్ అభ్యర్థిగా నామీనేషన్ భారీగా తరలివచ్చిన జనం
- -తుక్కుగూడ నుంచి మహేశ్వరం వరకు భారీగా బైక్,కార్లతో ర్యాలీ
- -మహేశ్వరం కాంగ్రెస్‌లో కొత్త జ్యోష్ నింపిన కెఎల్ ఆర్



**మహేశ్వరం నవంబర్ 8(ప్రభాతవార్త)**

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కెఎల్ఆర్ బుదవారం నాడు కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా సాదాసీదాగా అంగు అర్భాటాలు లేకుండా ర్యాలీ నిర్వహించారు. ప్రతి సారి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ వేసే సమయంలో భాజ భజంత్రిలతో డిజె చప్పుళ్లతో ఆటపాటలతో గిరిజన నృత్యాలతో సాగే ర్యాలీని ఈ సారి కెఎల్ఆర్ పెద్దగా ఖర్చులేకుండానే భారీగా తరలివచ్చిన వేలాది మంది సమక్షంలో ర్యాలీగా వెళ్లి కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు.ఈ నామినేషన్ ర్యాలీకి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుంచి భారీగా జనసమీకరణ నిర్వహించారు.కందుకూర్ మండలంలోని పలు గ్రామాల నుంచి కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున్న తరలివచ్చారు. మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సబావత్ క్రిష్ణనాయక్ అధ్వర్యంల భారీగా జనసమీకరణ నిర్వహించారు.ఇక నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్, సరూర్‌నగర్, ఆర్‌కెపురం,తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీ అభిమానులు బైక్‌లపై తరలివచ్చారు. ఉదయం నుంచే తుక్కుగూడ పరిధిలోని కెఎల్ఆర్ ఫాంహౌజ్‌లోని ఆయన ప్రధాన ఎన్నికల కార్యాలయానికి ఒకొక్కరు తరలివచ్చారు. మధ్యాహ్నం వంటి గంట సమయంలో ఆయన కార్యాలయం తుక్కుగూడ ఇమామ్‌గూడ, మహేశ్వరం గేటు మీదుగా భారీగా ర్యాలీకొనసాగింది. మహేశ్వరం అంబేద్కర్ చౌరస్తా నుంచి కెఎల్ఆర్‌తో పాటు కొంతమంది వెళ్లి మహేశ్వరంలోని ప్రధాన ఎన్నికల అధికారి సమక్షంలో తన నామినేషన్ సెట్ సమర్పించారు.ఈ సంధర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన పార్టీనాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికార ంలోకి వస్తుందని, మహేశ్వరం నుంచి తాను కూడా అత్యధిక మేజార్టితో గెలుస్తున్నానని దీమా వ్యక్తంచేశారు.. ఈ కార్యక్రమానికి వేలాది మంది భారీగా తరిలి రావడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి,నియోజకవర్గం సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎనుగు జంగారెడ్డి మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు కె రఘుమారెడ్డి, ఎలేమిటి అమరేందర్‌రెడ్డి, ఆర్‌కె పురం డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత,మహేశ్వరం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్‌ముదిరాజ్, మండల కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య,కాంగ్రేస్ నాయకులు అల్లె కుమార్, బంగరిగల్ల లాజర్, పొరండ్ల మాజీ సర్పంచ్ జి దామోదర్‌రావు. నాగారం మాజీ సర్పంచ్ కావలి దశరత, పాండునాయక్ మహేశ్వరం మాజీ ఎంపిపి హర్షగూడ గ్రామ సర్పంచ్ పాండునాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనవత్ రాజునాయక్,నాయకులు రమేశ్‌నేత,జాటోత్ శశికాంత్, దవత్ గూడ మాజీ సర్పంచ్ నేచ్యానాయక్,దసురునాయక్,పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కండ్లకోయ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చనున్న తెలంగాణ ప్రభుత్వం

**-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్, నవంబర్ 9. ప్రభాతవార్త :** కండ్లకోయ గ్రామ పరిధిలో త్వరలోనె ఐటీ పార్కు ప్రారంభం కానుండటంతో ఈ ప్రాంత దశ మారనుందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో బారీ ర్యాలీ నిర్వయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో కండ్లకోయ గ్రామ పరిధిలో కొంతకాలం క్రితం ఐటీ పార్కుకు శంఖుస్థాపన చేశారని, అనూహ్య సంఖ్యలో ఇక్కడ యువతకు ఉద్యోగాలు లభించనున్నాయని, దశ దిశ మార్చే సత్తా కేవలం సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే ఉందని ఆయన అన్నారు.తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా వివిద సంక్షేమ పథకాలు అందించి ఇంటింటికి లబ్ది చేకూర్చారని అన్నారు. ఇంటింటికి తాగు నీరు, కళ్యాణలక్ష్మి, ఆసరా పించన్లు, రైతుబందు, దళితబందు, బీసీ బందు, ఉచిత కరంట్ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఏనాడు కపడనివారు నేడు వచ్చి మేము అన్ని చేస్తామని చెప్పి నమ్మించి మోసం చేస్తారని పేర్కొన్నారు. ఎన్నికలో గెలు పొందిన తర్వాత గ్యాస్‌ను రూ 400లకు, అర్హతగల మహిళలకు నెలకు మూడు వేలు, రూ. 15 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వైద్యం అందిస్తుందని అన్నారు. పీసీసీ తెచ్చుకుని సీట్లమ్ముతున్న రేవంత్‌రెడ్డి గెలుస్తామని గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గుండ్లపోచంపల్లి ఎంత అభివృద్ది చెందిందో చూడాలని, తన పుట్టిన గడ్డను అన్ని రకాలుగా అబివృద్ధి చేశానని చెప్పారు. దరిద్రం కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావద్దని, ఆపదలో ఆదుకున్న వారిని గుర్తించుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చెడగొట్టడానికి వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని, మరోమారు సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. సికట్టుగా ఉండి సీఎం కేసీఆర్ అందించిన పథకాలను ఇంటింటికి తెలియజేసి కారు గుర్తుకు ఓటు వేసే విదంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, వీణ, జైపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్ యాదవ్, నరేందర్‌రెడ్డి, రాజేందర్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో నిర్వయించిన ర్యాలీలో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



## స్వామి నాభర్తకు విజయాన్ని ప్రసాదించు

-భర్త గెలుపు కోసం శివయ్యను వేడుకున్న భార్య



వీర్లపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న శంకర్ అనురాధ దంపతులు

**నందిగామ నవంబరు8,ప్రభాతవార్త :**

స్వామి మీ ఆజ్ఞలేనిదే చీమైన కుట్టదంటారు.నిత్యం నిన్ను కొలవనిదే ఏ పని ముట్టుకోం నా భర్తకు పసి ప్రాయంలోనే నా అత్తమామ మీపేరు (శంకరయ్య) అను నామకరణం చేశారు.మీ కరుణా కృపా కటాక్షంతో ఇప్పుడింతవారైయ్యారు.సర్వేజన సుఖీ నోభవంతని మానవ జంతు పశు పక్షాదుల కోసం ధర్మాన్ని గెలిపించడం కోసం హాల హాలన్నే మీ కంఠంలో దాచుకున్న పరమేశ్వరులు మీరు.లోక కళ్యాణం కోసం ఆనాడు మీరు చేస్తే ఈనాడు జనం కోసం,తనను నమ్మిన కుటుంబం కోసం,షాద్ నగర్ నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం,అభివృద్ధి సంక్షేమం కోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నా భర్త వీర్లపల్లి శంకర్ పోటీ చేస్తున్నారు.నా భర్తకు మంచి ఆరోగ్యాన్ని,శక్తినిచ్చి ప్రశాంతంగా జరిగి భారీ మెజార్టీతో గెలిపించమని శంకర్ భార్య అనురాధ బుధవారం వీర్లపల్లి గ్రామంలోని శివాలయంలో పరమశివుని కొంగు చాచి వేడుకున్నారు.తదనంతరం మామిడిపల్లి గ్రామంలోని శ్రీరామచంద్రస్వామి ఆలయంలో వీర్లపల్లి శంకర్-అనురాధ దంపతులు పూజలు చేశారు.వీరి వెంట పత్తి నవాబ్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ గౌడ్, ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్,చిందం నర్సింలు,రంగాపూర్ జ్ఞానేశ్వర్,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



అవుశాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్న గ్రామ ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి మల్లారెడ్డి గెలుపును ఆశిస్తూ అవుశాపూర్ గ్రామంలో ఆపార్టీ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి గెలుపు కోరుతూ పార్టీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఓటేయ్యాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్, వార్డు సభ్యుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న ప్రజలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నారు.మంచాల మండలం,అంబోత్ తండ నుండి బుదవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.అదేవిదంగా నియోజకవర్గం అబ్దుల్లా పూర్మెట్, లష్కర్ గౌడ, అనాజ్ పూర్, ఆగపల్లి, గుంతపల్లి, పోచారం, దండుమైలారం గ్రామాల నుండి భారీగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. వారిని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు



కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్‌కు మద్దతు ప్రకటించి మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు

**మొయినాబాద్, నవంబర్ 8 ప్రభాతవార్త:**
పేదల పక్షాన పోరాడే కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్‌కు తమ సంపూర్ణ మద్దతు అందిస్తున్నామని సిపిఐ జిల్లా నాయకుడు పాలమాకుల జంగయ్య,రామస్వామి, ప్రభులింగం, శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం భీమ్ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం, బిఆర్ఎస్ ఓటమి కోసం తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని దోచుకు తింటున్న టిఆర్ఎస్ పార్టీని గద్దె దించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ పాలనను గద్దె దించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పోరాడి ఉద్యమాలు సాగించిన భీమ్ భరత్‌ను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.

### 11న మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ

**మొయినాబాద్, నవంబర్ 8 ప్రభాతవార్త:** ఈ నెల 11న మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నట్లు మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) రాష్ట్ర నాయకుడు క్యాసారం శంకర్, ఎంఆర్‌పిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు హిమాయత్‌నగర్ గ్రామంలో విశ్వరూప మహాసభ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభకు భారీ ఎత్తున మాదిగ ఉప కులాల సోదర, సోదరీ మణులు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారని తెలిపారు. 30 ఏండ్ల సుధీర్ఘ పోరాటానికి మోడీ తెరదించుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, మండల కన్వీనర్ కొండిగారి మహేందర్, కో కన్వీనర్ డి.రాజు, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు : మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

**షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు అవుతుందని, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అన్ని సీట్లు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల ఉనికి లేదన్నారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ చెబుతున్నవన్నీ బూటకాలని, ముందు పక్క రాష్ట్రం కర్నాటకలో అమలు చేయాలన్నారు. కర్నాటక రైతులు వచ్చి కొడంగల్‌లో కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 3వసారి సీఎం అవుతారన్నారు. చేవెళ్ల నియోజకవర్గం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చేశామని, షాబాద్ మండలంలో చందన్‌వెళ్లి, సీతారాంపూర్‌లో పెద్ద పెద్ద కంపెనీలు వచ్చాయని, వాటితో యువతకు మంచి ఉపాధి లభిస్తుందన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్‌రావు,మాజీ ఏఎంసీ చైర్మెన్ వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రాజేందర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ ఎమ్మెల్యేగా వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించాలి : సుధీర్‌రెడ్డి

-చౌదరిగూడలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభం

-పలువురు కాంగ్రెస్‌లో చేరిక



చౌదరిగూడలో కాంగ్రెస్‌పార్టీ కారా ్యలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో బుధవారం ఆయన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డితో కలసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆఫీస్‌ను సుధీర్‌రెడ్డి ప్రారంభించగా శాలువా, పూలదండలతో సన్మానించారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి ఏమి చేయలే దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఓటర్లు చేతి గుర్తుకు ఓటు వేసి వజ్రేశ్‌యాదవ్‌ను మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిపించేలా కృషి చేయాలని సూచించారు. ఈసందర్భంగా ముద్దం ఈశ్వర్, రాజు, లక్ష్మణ్‌లు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. సుధీర్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరగా కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. టీపీసీసీ అధ్యక్షులు-మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి అందరికి తినిపించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ ్యక్షులు నాగేశ్‌గౌడ్, వార్డుసభ్యులు బోజిరెడ్డి, సుధాకర్, మాజీ వార్డుసభ్యులు నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ కోశాధికారి అనిల్‌కుమార్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్, నాయకులు నర్సింహ్మా, దావిద్‌రెడ్డి, శ్రావణ్‌నాయక్, హనుమాన్, శ్రీమంత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నర్సింహ్మాగౌడ్, క్రాంతికుమార్, మసూద్, ధన్‌రాజ్, భాస్కర్, వంశీ, సందీప్, శేఖర్, జగదీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కీలక నాయకులు

-బిఆర్ఎస్‌కు సీనియర్ నాయకుల షాక్



మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాల బిఆర్ఎస్ నాయకులు పలువురు మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దృశ్యం

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 8, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీలో కీలకంగ కొనసాగిన మూడుచింతలపల్లి,శామీర్‌పేట మండలాల బిఆర్ఎస్ కీలక నాయకులు మాజీ అధ్యక్షులు ఎన్.విష్ణుగౌడ్, శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు కంటం కృష్ణారెడ్డి, మూడుచింతలపల్లి మండల రైతుబంధు అధ్యక్షురాలు కె.శ్యామలతో పాటు పలువురు నాయకులు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల నుంచి వారితో పాటు పలువురు నాయకులు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డి నివాసంకు వెళ్లి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఉపసర్పంచు,ఎంపిటి మాజీడైరెక్టర్ సంతోష్‌కుమార్, మాజీ వార్డుసభ్యులు సురేందర్, శామీర్‌పేట ఎఫ్ఎస్‌సిఎస్ డైరక్టర్లు ముద్దం ప్రతాప్‌రెడ్డి, కె.నరేందర్‌రెడ్డి(అలియాబాద్) విష్ణు (నారాయణపూర్), చంద్రకళ (ఉప్పరిపల్లి)లు, అలియాబాద్ మాజీ ఎంపిటిసి సభ్యురాలు మంజుల మాదవరెడ్డి, లక్ష్మాపూర్ నాయకులు లక్ష్మణ్‌నాయక్‌లు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్‌లో గుర్తింపు కరువు అయిందని, మంత్రి మల్లారెడ్డి పార్టీలో పనిచేసే వారిని గుర్తించని పరిస్థితి దాపురించిందని వివక్షత, అసంతృప్తిలో ఉన్నా పట్టించుకోవటం లేదని దీన్ని నిరసిస్తూ తాము బిఆర్ఎస్ పాఈర్ట కి రాజీనామా చేసి జిల్లా అధ్యక్షులు శంబీపూర్‌రాజుకు పంపటం జరిగిందని, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎబ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, తూంకుంట కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ నాయకులు యు.వెంకటేశ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శుక్రవారం చుక్కాపూర్ గ్రామంలో సదర్ ఉత్సవాలు



**తలకొండపల్లి నవంబరు8,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున సదర్ ఉత్సవాలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,రాష్ట్ర మిషన్ భగీరథ ఉపాధ్యక్షుడు ఉప్పల వెంకటేష్ ,రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి పాండు రంగారెడ్డి,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ కిష్టమ్మ ముఖ్యఅతిథులుగా హాజరైకానున్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయంగా నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందజేశారు.మండల ప్రజలందరూ సదర్ ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మల్లారెడ్డిని గెలిపిస్తేనే మేడ్చల్ అభివృద్ధి : సర్పంచ్



చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
మంత్రి మల్లారెడ్డిని తిరిగి మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేస్తారని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలో బుధవారం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. చౌదరిగూడ, శేషాద్రినగర్, సాయిబాబాకాలనీ, సాధత్‌ఆలీగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్‌కాలనీల్లో సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ మల్లారెడ్డి ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కుర్ర మహేందర్‌గౌడ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్ గౌడ్, మంద స్వామిదాస్, కొంగరి శంకర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యురాలు యాదమణి, పద్మావతి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, నాయకులు పాలడుగు సందీప్‌రెడ్డి, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, కుర్ర వేగానంద్‌గౌడ్, నర్సింగ్, దశరథగౌడ్, వెంకటేశ్, ప్రదీప్‌రెడ్డి మల్లేశ్, చెట్టి రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రేపు ఎస్‌జిఎఫ్ జిల్లా చెస్ చాంపియన్‌షిప్

**ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** ఈనెల 10న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చదరంగం చాంపియన్‌షిప్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.వినోద్‌కుమార్ తెలిపారు. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు సంబంధించి అండర్-14, అండర్-17 బాల, బాలికల చెస్ ఎంపికలు చాంపియన్‌షిప్ 2023-24 పోటీలు బోడుప్పల్ వెస్ట్‌హేమానగర్‌లోని సిద్దార్థ పబ్లిక్ స్కూల్‌లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రవేశాలు జరుగుతాయని తెలిపారు. స్పాట్ ఎంట్రీలను అనుమతించరని, ఒక్క క్యాటగిరిలో ఇద్దరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు ఈనెల 10వ తేదీ ఉదయం 8:30 గంటలకు రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. టోర్నమెంట్ స్విస్ లీగ్ లేటెస్ట్ ట్రైబ్రేకర్స్, టైమ్ కంట్రోల్ రౌండ్ 30 నిముషాల 10 సెకన్లు ఉంటుందన్నారు. క్రీడాకారులు లంచ్ బాక్స్ తీసుకురావాలని, సొంతంగా చెస్ సెట్ తీసుకురావాలని, ఎస్‌జీఎఫ్ ఎలిజిబిలిటీ, స్కూల్ డాక్యుమెంట్స్ తేవాలన్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ విద్యార్థులు డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఇడబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.హైదరాబాద్.కామ్‌ను సందర్శించాలని సెల్ నంబర్ 9246151111, వినోద్‌కుమార్ సెల్ 8374461481, చెన్న క్రిష్ణారెడ్డి సెల్ 9848629132లకు సంప్రదించాలని తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా 41నామినేషన్ల స్వీకరణ : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 8, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 41నామినేషన్లు అందినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ ఐదు నియోజకవర్గ ఆర్‌ఓ కార్యాలయాల్లో 41నామినేషన్ల స్వీకరణ జరిగినట్లు ఆయన తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి (బిఆర్ఎస్-అభ్యర్థి) నామినేషన్‌ను దాఖలు చేశారు. అదే విధంగ మేడ్చల్ నుంచి మరో ఆయనతో పాటు 16నామినేషన్లు అందినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరి నుంచి 7నామినేషన్లు,కుత్బుల్లాపూర్ నుంచి 8, కూకట్‌పల్లి నుంచి 3, ఉప్పల్ నుంచి 4నామినేషన్లు అందినట్లు తెలిపారు. అయితే 39మంది అభ్యర్థులు 41నామినేషన్లు బుధవారం దాఖలు చేయటం జరిగిందన్నారు. నామినేషన్ల ప్రక్రియ ఆరంభం నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగ 73నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగ కొనసాగుతున్నట్లు, ఆర్‌ఓ కార్యాలయాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరించటం జరుగుతుందన్నారు.మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఎక్కువగా నామినేషన్లు అందే అవకాశం కూడ ఉందని చెప్పవచ్చు.

### ఎదులాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా దుర్గేశ్



అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన దుర్గేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా గుమ్మడి దుర్గేశ్ ఎన్నిక అయ్యారు. సంఘం ఆవరణలో జరిగిన సమావేశంలో సభ్యులు అందరూ హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా దుర్గేశ్, ఉపాధ్యక్షులుగా పడిగం అంజనేయులు, ప్రధానకార్యదరి ్శగా కనుమల్ల మల్లేశ్, కోశాధికారిగా బద్దం శంకర్, సలహాదారులుగా గుమ్మడి ధనంజయ్య, ఎడ్ల బాబు, గుమ్మడి అనిల్‌కుమార్, బద్దం శ్రీశైలం, బద్దం శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు దుర్గేశ్ మాట్లాడుతూ అందరి సహకారంతో అంబేద్కర్ సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

-జడ్పి చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 8(ప్రభాతవార్త) :** బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని జడ్పీచైర్ పర్సన్ తీగల హరినాథ్‌రెడ్డి ఆన్నారు. బుధవారం మండల పరిదిలోని మహేశ్వరం, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటికి బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా పీఏసీఎస్ చైర్మన్ పాండు యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్‌తో కలిసి ఆమె ప్రజలను కలిసి ఓటర్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ అనందం, ఎంపీటీసి పడికూడి రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ బాలయ్య, నియోజకవర్గం కార్యదర్శి అంజయ్య ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యుడు ఆథిల్ అలీ, ఎంపిటిసి కుమార్ రాయప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు క్రిష్ణయ్యయాదవ్, నాయకులు నవీన్, కరోళ్ల రాజేష్, బాల్‌రాజ్, హాజీబాబు, వెంకటేష్, సంజీవ, రవీందర్‌నాయక్,ఎస్‌కే. ఆజాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి




నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 8(ప్రభాతవార్త) :**
మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి నామినేషన్ వేశారు. తుక్కుగూడ పార్టీ కార్యాలయం నుంచి డీసిసి అధ్యక్షులు నరసింహరెడ్డి, అమరేందర్‌రెడ్డి, జంగారెడ్డి, ముఖ్యనాయుకులు, మండల పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు వెంటరాగా భారీ బైక్ ర్యాలీతో మహేశ్వరం వెళ్లి ఎన్నికల అధికారి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



మొయినాబాద్ మండలంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి రాష్ట్ర నాయకుడు షాబాద్ దర్శన్

**మొయినాబాద్, నవంబర్ 8 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర నాయకుడు షాబాద్ దర్శన్ అన్నారు. బుధవారం మొయినాబాద్ మండలంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ పాలనకు తెరదించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. చేవెళ్ల అభ్యర్థి భీమ్ భరత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## షాద్‌నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి



వీర్లపల్లి శంకర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి, తదితరులు.

**షాద్‌నగర్, నవంబర్ 8, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్‌అభ్యర్థి వీర్లపల్లి శంకర్ నామినేషన్ సందర్భంగా ఆయనకు మద్దతుగా కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని, షాద్‌నగర్ వీర్లపల్లి శంకర్ గెలుపు తథ్యమని అన్నారు. ప్రతిపక్షాల దిమ్మ తిరిగేలా వీర్లపల్లి నామినేషన్ పర్వానికి స్వచ్ఛందంగా తరలి వచ్చిన అశేష జనవాహినిని చూస్తేనే అర్థమవుతుందని అన్నారు. నియోజకవర్గంలోని కేశంపేట, నందిగామ, కొత్తూరు, ఫరూఖ్‌నగర్, కొందుర్గు, చౌదరిగూడ మండలాల నుంచి వేలాది మంది ప్రజలు, వందలాది మంది కార్యకర్తలు, నాయకులు నేటి నామినేషన్‌కు తరలి రావడం జరిగిందని, వచ్చే 30న కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

### పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

**షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి 68వ జయంతి వేడుకలు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పేదల పెన్నిది, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మెన్లు వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మతీన్, రాజేందర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, రమేష్, దర్శన్, మయూర్, అవిలాష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు ఉన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి భార్య మాధవిరెడ్డి



రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ పద్మారెడ్డి

**మాడ్గుల, నవంబర్ 08 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి భార్య మాధవిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నర్సయపల్లి,పెద్దమాడ్గుల గ్రామాలలో గడుపగడుపకు కాంగ్రెస్ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవినారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.అనంతరం మాడ్గుల మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 32 మంది యువకులు రక్తదానం చేశారు కార్యక్రమంలో ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి,మాడ్గుల ఎంపిటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్, కొండల్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి దేవయ్యగౌడ్,మన్న విష్ణునేత,వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా జైపాల్ యాదవ్ బుధవారం నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

**యాచారం నవంబరు8,(ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని వలువురు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.బుధవారం యాచారం మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో,వేపాపురి తండాలో గడప గడపకు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అమలు చేసే పథకాలను వివరించారు.ఈ సందర్భంగా వలువురు మాట్లాడుతూ....బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

**యాచారం నవంబరు8,(ప్రభాతవార్త :**
యాచారం మండల పరిధిలోని నందివనపర్తి మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏవో సందీప్ కుమార్,డిసిఎంఎస్ అధికారులు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏవో సందీప్ కుమార్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధర ఎ గ్రేడ్ రూ.2203, సాధారణ రకం రూ.2183లను రైతులకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో చెల్లిస్తుందని పేర్కొన్నారు.రైతులు దళారీల చేతుల్లో మోస పోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిజెపి అభ్యర్థి నామినేషన్‌కు తరలిన నాయకులు



బిజెపి నామినేషన్ ర్యాలీకి తరలివెళ్తున్న నాయకులు

**యాచారం నవంబరు8,(ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వస్తున్న నోముల దయానంద్ గౌడ్‌కు మద్దతుగా బుధవారం యాచారం మండలం బిజెపి అధ్యక్షుడు తండా రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ మోర్చా అధ్యక్షుడు మాట్లాడుతూ...దేశంలో రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. అధిక జనాభా గల బీసీలకే ప్రాధాన్యతనిచ్చి నేడు తెలంగాణ రాష్ట్రంలో అధిక సీట్లు కేటాయించి సిఎం అభ్యర్థిని చేయడం హర్షనీయమని అన్నారు.రాష్ట్రంలో కెసిఆర్‌ను నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్‌లో సమన్వయం లేదని బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కణ్వశాంతివనంలో విజయవంతమైన రక్తదాన శిబిరం



కణ్వశాంతి వనం ఆసుపత్రిలో జరిగిన ఐఆర్‌సిఎస్ రక్తదాన శిబిరం

**నందిగామ నవంబరు8,(ప్రభాతవార్త :**
స్పందించే దాన గుణం ఎల్లప్పుడు పరిమళిస్తుందనడానికి నిలువెత్తు నిదర్శనం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అని ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆభాగ్యుల కోసం మనమిచ్చిన రక్తం పునర్జమ్మనిస్తుందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ ఎస్. నర్సింహ్మారెడ్డి అన్నారు.బుధవారం నందిగామ మండలం కణ్వాశాంతి వనం ఆసుపత్రిలో హార్ట్‌ఫుల్ నెస్ ,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆ సంస్థ చైర్మన్ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ...రూ.60లక్షల వ్యయంతో సంచార వాహనం (అంబులెన్స్) ద్వారా గ్రామీణ ప్రాంత రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తుమన్నారు.ఐఆర్‌సిసి సేవలను గుర్తించి బుధవారం కణ్వాశాంతి వనం ఆరోగ్యం కేంద్రం డైరెక్టర్ డాక్టర్స్ కిషోర్-విద్యావతి దంపతులు నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందన్నారు.ఈ శిబిరంలో 90మంది రక్తదానం చేసినట్లు చెప్పారు.రక్తదాన శిబిరానినన ఏర్పాటు చేసిన డాక్టర్ కిషోర్-విద్యావతి దంతపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాండు గౌడ్,పి.విజయ్ కుమార్,ట్రెజరర్ రాఘవ రెడ్డి,సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి,కొండల్ రెడ్డి,ఆరోగ్య శిబిరం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి నామినేషన్‌కు జననీరాజనం



వీర్లపల్లి శంకర్ నామినేషన్‌కు నందిగామ నుండి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

**నందిగామ నవంబరు8,(ప్రభాతవార్త :** నందిగామ మండలం నలు మూలల నుండి షాద్‌నగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ నామినేషన్ కోసం భారీగా తరలివెళ్లారు.మండలం నలు మూల నుండి వేలాదిగా తరలివచ్చిన వీర్లపల్లి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు వీర్లపల్లి,చౌలపల్లి ,ఎమ్మెస్సార్‌ల నాయకత్వం వర్ధిల్లాల్లి అంటూ నినాదాలు చేస్తూ షాద్‌నగర్‌కు తరలివెళ్లారు. షాద్‌నగర్ వెళ్లిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,బోమ్మగల్ల నర్సింహ్మ,పిట్టెల రాములు,బి.జంగయ్య గౌడ్,ఎకుల అంజయ్య ,ఎపూరి ఆనందం,బి.కృష్ణా రెడ్డి,గొవింద్ నాయక్,ఉమ్మెంతాల అనంతయ్య,టి.జంగయ్య,బి.లింగం గౌడ్,బాలమణి,వి.వి చారి, నాగేశ్వర్ రెడ్డి,కేశమోని అంజయ్య యాదవ్,యాదిరెడ్డి_న్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండల నాయకులు....**
జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 08,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరి గూడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు షాద్‌నగర్ పట్టణానికి తరలి వెల్లారు. షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెల్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజుతో పాటు కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి

**పరిగి నవంబరు8,(ప్రభాతవార్త :**
సాధారణ ఎన్నికల ఓట్ల లేక్కింపు ప్రక్రియ పనులను వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించే సాధారణ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లేక్కింపు కేంద్రాలు,స్ట్రాంగ్ రూములో చేపడుతున్న పనులను జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.టాయిలెట్స్ సౌకర్యాలతో పాటు నీటి సరఫరాకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ,పోలింగ్ ఏజెంట్లకు వాహనాల పార్కింగ్ స్థలానికి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.అన్ని సౌకర్యాలతో కూడిన మీడియా కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజలు,రాజకీయ పార్టీలు ,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియామవళిని అనుసరిస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలన్నారు.ఓటర్లను మభ్యపెట్టే విధంగా డబ్బులు,మద్యం,వస్తువులను పంపిణీ చేస్తున్నట్లుగా తెలిస్తే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన ఫిర్యాదు చేయాలన్నారు.సి-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని దాని ద్వారా ఎలాంటి



ఫిర్యాదులైన చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.ఫారం 12డి ద్వారా ఓటు వేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి తమ ఇంటి నుండి ఓటు వేసే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అనంతరం పరిగి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారి విజయ కుమారిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్,ఆర్అండ్‌బి డిప్యూటీ ఇఇబి సురేందర్,పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశమివ్వండి... అభివృద్ధి చేస్తా : తల్లోజు ఆచారి



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**మాడ్గుల,నవంబర్ 08 ప్రభాతవార్త:**
గతంలో 2 సార్లు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అందలమెక్కిస్తానని బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. మాడ్గుల మండలంలోని అన్నెబోయిన్‌పల్లి,సుద్దపల్లి,అసిరెడ్డిపల్లి, పల్లెతాండ, బావోజితాండ, దుబ్బతాండ,పల్గుతాండ,చెట్లగుట్టతాండ,చూటకుంటతాండ నర్సంపల్లి, మన్యతాండ, కుభ్యతాండ అంతంపేట,అందుగుల,ఆర్కపల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజుల మహిళలు ఆచారికి ఘన స్వాగతం పలికారు. ఆచారి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరడంతో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రజలందరు తన అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి బీజేపీ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేద ప్రజల కోసం అన్నదాతలు, నిరుద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, పేదల కోసం ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, సమర్థవంతమైన పాలన బీజేపీతోనే సాధ్యమైందని, ప్రజలందరు బీజేపీని ఆదరించి గెలిపించాలని కోరారు.ప్రజలు తనను గెలిపిస్తే అన్నెబోయిన్‌పల్లి గ్రామం నుండి బ్రాహ్మణపల్లి వరుకు 15 కోట్లతో బిడ్జినిర్మాణం,రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కాసుల వెంకటేష్,మట్ట వెంకటేష్‌గౌడ్,దండు శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎగిరిశెట్టి నరేందర్,శేఖర్‌రెడ్డి,సురేందర్‌గౌడ్,దుర్గరాం రమేష్,కాటమయ్యగౌడ్, కొల్కులపల్లి బిక్కు,రాంకిషన్,కమలేశ్వర్, రవి, రమేష్, శ్రీనివాస్‌రెడి, నరోత్మంరెడ్డి, రాంరెడ్డి, జంగయ్య, రమేష్, మల్లిఖార్జున తదితరులు ఉన్నారు.

# నామినేషన్ల జోరు...!

- నేడు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల నామినేషన్లు
- రేపు కమూనిస్టు పార్టీ అభ్యర్థి నామినేషన్
- నామినేషన్ వేసిన బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల జోరు పెరింగిది.ఇప్పటికే 12 నామినేషన్లు దాఖలయ్యాయి. రెండు రోజులే గడువుండటంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నేడు నామినేషన్లు వేయడానికి సిద్ధమయ్యారు. రేపు కమ్యునిస్టు పార్టీ అభ్యర్థి నామినేషన్ వేయనున్నారు.ఈ నిమినేషన్ ప్రక్రియలకు భారీగా ర్యాలీలుగా వెళ్ళి నామినేషన్ వేయనున్నారు.అందుకు నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలను సమీకరించడానికి జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలను తరలించడానికి ప్రైవేటు వాహనాలకు ఫుల్ గిరాకి పెరిగింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లకు సుమారు యాబై వేలకు పైగా జన సమీకరణ చేయనున్నట్లు తెస్తుంది.

**ఐదు నామినేషన్లు దాఖలు..**
బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే, మహారాష్ట్ర ఎమ్మెల్యే సందీప్ దుర్వేలతో కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా వెళ్ళి బుదవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారు కావాలని కోరుకుంటున్నారని తెలంగాణలో బిజెపి సర్కారు రావడం ఖాయమని దీమా వ్యక్తం



నామినేషన్ వేస్తున్న బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్,ఆయనవెంట కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే, మహారాష్ట్ర ఎమ్మెల్యే సందీప్ దుర్వేలున్నారు

చేశారు. కాగా ఇతర పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు బుదవారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, బిఎస్పి అభ్యర్థి గొరిగె మల్లేష్ రెండు సెట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి కొత్త శంకర్ రెడ్డిలు తమ నామినేషన్ పత్రాను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.నిమినేషన్ల ప్రక్రియ ప్రారంభమయినప్పటి నుండి 12 నామినేషన్లు దాఖలయ్యాయి.నేడు, రేపు మరిన్ని నామినేషన్లు వేయనున్నారు.

# మరోసారి ఆదరించండి..అభివృద్ధిని కొనసాగిస్తాం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పిలుపు

**కొందుర్గు, నవంబర్ 8, (ప్రభాతవార్త) :**
రాష్ట్రాన్ని అన్ని రంగాలల్లో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించి అదరిస్తే తమ ప్రభుత్వం అభివృద్ధిని కొనసాగిస్తుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని పాత ఆగిర్యాల, ఘట్యాతండా, కొత్త ఆగిర్యాల్, వెంకిర్యాల్, తిర్మన్ దేవునిపల్లి, సంజీవపురం తండా, లక్ష్మణ్ తండా, లక్ష్మీదేవునిపల్లి, తంగళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, చెర్కపల్లి, గంగన్నగూడెం గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాలల్లో ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎంతగానో అభివృద్ధి చేశారని కొనియాడారు. మంచి పరిపాలన దక్షత గల నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారంటీలను నమ్మి ఎవ్వరూ మోసపోవద్దని, మోసపోతే గోస తప్పదన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కల్లబొల్లి కబురులు చెప్పి అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా అమలు చేయటంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఎంతో అభివృద్ధి చేశామని మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అండగా ఉండి కేసీఆర్ నాయకత్వాన్ని గెలిపించాలని షాద్‌నగర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీరాజేష్ పటేల్, సింగిల్ విండో



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

చైర్మన్ దామోదర్‌రెడ్డి, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, పి.నర్సింలు, జంగం సంధ్య, గూడెం పుష్పమ్మ, కృష్ణవేణి, బాల్‌రాజ్, ఆంజనేయులు, నర్సింహ్మారెడ్డి, రాంరెడ్డి, నాయకులు రామకృష్ణ, బెంది శ్రీనివాస్‌రెడ్డి, వంకాయల నారాయణరెడ్డి, సుభాన్‌రెడ్డి, జనార్ధన్‌గౌడ్, అబ్దుల ఖలామ్, లింగంగౌడ్, గోవింద్, గోపాల్, మచ్చ సుధాకర్,బోయ రాంచందర్, పస్సుల శేఖర్, బి.శంకర్‌గౌడ్, వెంకటేష్ యాదవ్, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి



తన వర్గీయులతో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న అఖిల భారత యాదవ మహాసభ బర్ల జగదీశ్వర్ యాదవ్

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 8, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ పార్టీజెండా ఎగరడం ఖాయమని టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి దీమా వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ బర్ల మంగ, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బర్ల జగదీశ్వర్ యాదవ్, తన వర్గియులతో కలిసి బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని కండువవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అదేవిదంగా పెద్దంబర్‌పేట్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందే విదంగా పని చేయాలని, అధికార పార్టీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు తీసుకెళ్ళాలని అయన చెప్పారు. అధికార దాహంతో బిఆర్ఎస్ పార్టీ ఉధ్యమకారులకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.కార్యక్రమంలో కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్(మామ), కప్పరి చందు, చిలుక మదుసూదన్ రెడ్డి, ఫిరోజ్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ ప్రభంజనం ప్రారంభమైంది

**కొత్తూర్, నవంబర్ 8, ప్రభాతవార్త :**
నామినేషన్ కోసం వేలాదిగా తరలివచ్చిన జనం మీ పాలనకు ముగింపు సాక్ష్యం కాబోతుందని, కాంగ్రెస్ శకం ఆరంభం కాబోతుందని కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్తి వీర్లపల్లి శంకర్ నామినేషన్ సందర్భంగా కొత్తూర్ మండలం నుంచి మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నియోజకవర్గంలో పాలకుల పనితీరుపై ధ్వజమెత్తారు. రజాకారులను మించి స్థానిక ప్రజాప్రతినిధులు పాలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎదురు తిరిగితే కేసులు, రౌడీ షీట్లు దాడులు దౌర్జన్యాలు చేయించారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఏ నియోజకవర్గంలో చూడలేదని ఈ దౌర్జన్యం పాలనకు ప్రజలు విసిగి చెందారని కట్టుబాట్లు తెంచుకుని కాంగ్రెస్ వైపు కదం తొక్కారన్నారు. నామినేషన్ ప్రక్రియ కోసం ప్రజలు స్వచ్ఛందంగా వేల సఖ్యంలో తరలివెళ్లడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీ లు నెరవేర్చకుండా అడుగడుగున మోసం చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ వచ్చారన్నారు. ఈనెల 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు



బిజెపి పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

**కందుకూర్, నవంబర్ 8, ప్రభాతవార్త:** కందుకూరు మండలం దెబ్బడిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం బిజెపి పార్టీ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ ఇ. దేవేందర్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు సమక్షంలో బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలతో ప్రజలు విసికిపోయారని అయన ఎద్దేవ చేశారు.రాష్ట్ర ప్రజలందరూ డబుల్ ఇంజన్ సర్నారు కావాలని కోరుకుంటున్నారన్నారు. మహేశ్వంలో బిజెపిని అధిక మేజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి,నాయకులు సుదాకర్ రెడ్డి, భూమి రెడ్డి, అంజయ్య, వెంకటేష్, ప్రకాష్ రెడ్డి, జంగారెడ్డి తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పిటీసి బంగారు స్వరూపరాములు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 08,(ప్రభాతవార్త):**
బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లెడు చౌదరిగూడ జడ్పిటీసీ బంగారు స్వరూపరాములు అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. గ్రామాలను పట్టణాలను దీటుగా తీర్చి దిదేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆమె పెర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 08,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం విజయవంతంగ ముగిసింది. ఐసిసి లాంబాడ్ హెల్త్ ఇన్సురెన్స్, నినాస్ డయోడ్నోసిక్, కామినేని వైద్య బృదం వారి అద్వర్యంలో, జై హనుమాన్ పొదుపు సంఘం సహాకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో గుండె, బీపి, సుగర్ వైద్య పరీక్షలను ఉచితంగ నిర్వహించారు. ఈ పరీక్షలను దాదాపు 120మందికి నిర్వహించినట్లు నిర్వహకులు కటికె శంకర్‌జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నినాస్ డైరెక్టర్ అబ్దుల్ ఘపూర్, సిఓఓ స్నెహా, మార్కెటింగ్ మెనేజర్ వెంకట్, డాక్టర్ మహ్మద్ మిర్‌జాబేగ్, గౌసియాపాషా, వాహిద్‌ఆలీ, సుప్రియ, ఉప సర్పంచ్ శేఖర్, హన్మంత్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డి, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులతోనే అభివృద్ధి పనులు

**శంకర్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులే ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు మితిమీరి పోయాయని మండిపడ్డారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములన్నీ అమ్మి రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులతో గ్రామాలలో వైకుంఠధామాలు, సిసి రోడ్లు, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాలు నిర్మించారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులతో ఏర్పాటు చేశామని అనడం ఎంతవరకు సమంజసమని అన్నారు. చేవెళ్లలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని, బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నంను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాములుగౌడ్, సురేష్, రాజ్‌కుమార్, నరసింహా, నందు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటేయండి



కొండకల్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య తరఫున ఇంటింటికి తిరిగి ప్రచారంలో శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్

**శంకర్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:**
గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండలం కొండకల్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య తరఫున ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, రైతు బంధు పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, ఎంపిటిసిలు సురేందర్‌రెడ్డి, యాదగిరి, నాయకులు గోపాల్‌రెడ్డి, గోపాల్, గోవర్ధన్‌రెడ్డి, భూపాల్, గోవింద్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రఘునందన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్లు నవీన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**శంకర్‌పల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ తరఫున ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపులో స్థానికులకు తీరని అన్యాయం జరిగిందని, ఎమ్మెల్యే యాదయ్యను చిత్తు చిత్తుగా ఓడించాలని కోరారు. 9 ఏండ్లలో ఏమి అభివృద్ధి జరుగలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, టిపిసిసి కార్యదర్శి ఉదయ్ మోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, నాయకులు ప్రశాంత్‌కుమార్, సామీవుద్దీన్, శ్రీశైలం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ తరఫున ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి

## గడపగడపకు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



కోట్‌పల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

**కోట్‌పల్లి,నవంబరు 08, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతోని గెలిపించాలని బీఆర్ఎస్ పారీట ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్లు పెంచడం జరుగుతుందన్నారు. భూమి లేని నిరుపేదలకు కేసీఆర్ బీమా ఇవ్వడం జరుగుతుందని ఆర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు రైతుబంధు పథకం ఎకరాకు రూ.16 వేలు విడుతల వారిగా పెంచడం జరుగుతుందన్నారు. వంటగ్యాస్ సిలిండర్ రూ.400,వందలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకరావడం జరుగుతుందన్నారు. ప్రజలు గమనించి కారు గుర్తుకు ఓటు వేసి రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వాడవాడల్లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**ధారూర్ నవంబర్8,ప్రభాతవార్త :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించి .వికారాబాద్ ఎమ్మెల్యేగా మరో సారి మెతుకు ఆనంద్‌ను గెలిపించండంటూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బుధవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి,ఎంపిటిసి శ్వేత నారోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఖుద్రత్ అలీ, ఖాయ్యుం, ఖాసీం, వెంకటయ్య గౌడ్, అహ్మద్, బీఆర్ఎస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కారులోకి కాంగ్రెస్ నాయకులు చేరిక

**-అభివృద్ధి చూసే పార్టీ మార్పు**

**-రోహిత్ రెడ్డితోనే తాండూరు అభివృద్ధి సాధ్యం**



**బషీరాబాద్ నవంబరు8,ప్రభాతవార్త :** తాండూరు అభివృద్ధి రోహిత్ రెడ్డితోనే సాధ్యమని బషీరాబాద్ మండలం ఖాశింపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరు రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే వెంటే ఉంటామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పదాల పాలిటీ వరం అన్నారు. అందుకే కాంగ్రెస్ నుండి కారుకు అండగా నిలిచినా బీఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తామని వెల్లడించారు. తాండూరు నియోజకవర్గంలో రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో రెండోసారి గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## పేద విద్యార్థులకు పండగ కానుక

**- నూతన వస్త్రాలను పంపిణీ చేసిన రొంపల్లి సంతోష్**

**తాండూరు, నవంబరు 8, ప్రభాతవార్త :** దీపావళి పండగను పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, వాసవిక్లబ్ తాండూరు ఆద్వర్యంలో ఐవీఎఫ్ రాష్ట్ర యూత్ సెక్రెటరీ రొంపల్లి సంతోష్‌కుమార్ నిరుపేద విద్యార్థులకు కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. బుధవారం తాండూరు పట్టణంలోని విజయ విద్యాలయ పాఠశాలలో ఆయిత సంపత్ సహాకారంతో దీపావళి కానుకగా విద్యార్థులకు నూతన వస్త్రాలను అందజేసి వారిలో సంతోషాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆగిరి మహేష్‌కుమార్, వైశ్య ఫెడరేషన్ తాండూరు అధ్యక్షులు కేళిగారి ప్రవీణ్, వాసవి క్లబ్ అధ్యక్షులు రెడ్డి శెట్టి సతీష్, గుమ్ముడాల గౌరీశంకర్, దాదాపురం గురు, వీరేష్, దాదాపురం జగన్, రఘురామ్, ఆయా స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నాటు సార విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ కాశీనాథ్



బెల్లంపాకం స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పెద్దేముల్, నవంబరు 8, ప్రభాతవార్త:** నాటు సార తయారు చేసిన, విక్రయించిన చట్టారిత్యా చర్యలు తప్పవని పెద్దెముల్ ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..బుదవారం జిల్లా టాస్కుఫోర్స్ పోలీసులు, పెద్దేముల్ పోలీసులు తట్టెపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నాటుసార తయారు చేస్తున్న స్థావరంపై సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 250 లీటర్ల బెల్లంపాకం, 12 లీటర్ల నాటుసారను సీజ్‌చేసి, వాటికి సంబందించిన వస్తువులను ధ్వంసం చేశారు. నాటు సార కాస్తున్న చవాన్ రాంజీని అదుపులోకి తీసుకొని కేసునమోదు చేశారు. ఎన్నికల దృష్ట్యా మండలంలో పట్టిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### బలవంతంగా పార్టీ కండువాలు వేస్తే సహించేదిలేదు

**-మంబాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్**

**పెద్దేముల్, నవంబరు 8, ప్రభాతవార్త:** బలవంతంగా పార్టీ కండువాలు వేస్తే సహించేదిలేదని మంబాపూర్ కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, సీనియర్ నాయకులు గొబ్బురు రాములు,డి.రాజు హెచ్చరించారు. మంబాపూర్ గ్రామానికి చెందిన మొల్ల వజీర్‌కు బలవంతంగా బిఆర్ఎస్ కండువా కప్పి కాంగ్రెస్‌నుంచి బిఆర్ఎస్‌లో చేరారని ఆ పార్టీ నాయకులు చెప్పడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మొల్ల వజీర్ మొదటి నుంచి కాంగ్రెస్సె నని, ప్రస్తుతం కూడా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నాడని అన్నారు. బలవంతంగా ఎవరైన కండువాలు కప్పడానికి ప్రయత్నిస్తే ఊరె కునే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే మౌ లానా, వహీద్, పీటర్‌యాదయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ కిరన్, సి.రాములు, హర్షవర్ధన్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, ఇస్మాయిలప్ప, అనిల్, యేసు, రవి, మహేష్, రాములు, అలీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అవినీతి పాలనకు అంతం తప్పదు!

**- అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే**

**- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి**



కాంగ్రెస్ పథకాలపై ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి.

**తాండూరు, నవంబరు 8, ప్రభాతవార్త :** అవినీతి మయంగా మారిందన బీఆర్ఎస్ పాలనకు అంతం తప్పదని.. రాబోయేది కాంగ్రెస్ పాలనే అని తాండూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హాయాంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయని గుర్తు చేశారు. బుధవారం తాండూరు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి ఎన్నికల ప్రచరం నిర్వహించారు. పట్టణంలోని ఇందిరా నగర్, గుండుపీర్ల దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం భారీ ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి, రామ్ మందిర్, పాండురంగ చౌక్, శివాజీ చౌక్ మీదుగా వీవీహెచ్ఎస్ స్కూల్ రోడ్, స్టేట్ బ్యాంక్, మర్రిచెట్టుకూడలి, గాంధీచౌక్, పాత కూరగాయల మార్కెట్, వినాయక్ చౌక్, ఇందిరాచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల గుండా ప్రజలకు, వ్యాపారులను కలిసి స్వయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హాయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించి నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాండూరు నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని.. బీఆర్ఎస్ హయాంలో అవినీతి కుంబకోణంలో మునిగిపోయిందని, పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందించారని ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు ఎంతో మేలు జరుగనుందని తెలిపారు. తాండూరు ప్రజలు అవినీతి మయంగా మారిన బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, అబ్దుల్ రావూఫ్, మసూద్, మహిళా నాయకురాలు కల్వ సుజాతతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి : ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి



రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు.

**తాండూరు, నవంబరు 8, ప్రభాతవార్త :** బీఆర్ఎస్‌పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని తెలిపారు. బుధవారం తాండూరు నియోజకవర్గంలోని యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాల నుండ పెద్ద ఎత్తున కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాండూరులోని నివాసంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, తాండూరు ప్రాంత అభివృద్ధి కోసం మరోసారి రోహిత్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్, బీజేపీ నేతలు అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వారికి పార్టీ కండువాకప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రజలకు వివరించి.. కాంగ్రెస్ పార్టీ మోసాలను బయటపెట్టాని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తాండూరు ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.

**మీ బిడ్డను మరోసారి గెలిపించండి .!**

**-ఎమ్మెల్యే సతీమణి ఆర్తీరెడ్డి**

మీ బిడ్డ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తీరెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్యే సతీమణి ఆర్తీరెడ్డి తాండూరు పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి పర్యటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయనున్న మ్యానిఫెస్టోతో పాటు పార్టీ చేసిన అబివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాడుతుందని తెలిపారు. తాండూరులో లోకల్, మీ బిడ్డ పైలట్ రోహిత్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శోభారాణి, కౌన్సిలర్ సంగీతా ఠాకూర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఓటమి భయంతోనే ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి దౌర్జన్యాలు

**-కొడంగల్‌లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు**

**-ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ తదితరులు

**కొడంగల్,నవంబర్ 8ప్రభాతవార్త** కొడంగల్‌లో ఈ సారి ఎన్నికల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకోవడంతోనే దౌర్జాన్యాలకు దిగుతు ప్రజలను భయభ్రాంతకుల గురిచేస్తున్నాడని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ ఆరోపించారు. బుధవారం స్దానిక పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, నందారం ప్రశాంత్‌లతో కలసి విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని రావులపల్లిలో మంగళవారం జరిగిన సంఘటనతో ఎమ్మెల్యే ఓటమి ఖాయమని తెటతెల్లమైందన్నారు. తాను ప్రాదేశిక సభ్యుడిగా ప్రాధినిత్యం వహిస్తున్న స్వంత గ్రామం రావులపల్లిలో తన సోదరుడు సర్పంచ్‌గా కొనసాగుతున్నాడని చెప్పారు. ఇటీవలే గ్రామ మాజీ సర్పంచ్ అనారోగ్యంతో చికిత్స పొందిన సాయమ్మను పరామర్శించేందుకు మున్సిపల్ చైర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రమేష్‌రెడ్డిలు వెళ్లడం జరిగిందన్నారు. అదే సమయంలో కొంతమంది తమకు గిట్టనివారు ఎమ్మెల్యేకు ఫోన్ చేయడంతో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, మంత్రి మహేందర్‌రెడ్డిలు అక్కడికి చేరుకొని నానా హంగామా సృష్టించారని అన్నారు. రావులపల్లిలో ఎమ్మెల్యే అనుచరులు బీఆర్ఎస్ కార్యకర్తలు తన సోదరుడు సర్పంచ్ రమేష్‌రెడ్డిపై దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. తాండూర్‌లో చెల్లని రూపాయి మహేందర్‌రెడ్డి అని అందుకే ఆయనకు తాండూర్‌లో అదిష్టానం టికెట్ ఇవ వ్వలేదన్నారు. మహేందర్‌రెడ్డి మంత్రి పదవి మూన్నాళ్ళ ముచ్చటేనని మరో 15 రోజుల్లో మంత్రి పదవి ఊడిపోవడం నరేందర్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమని చెప్పారు. ప్రజాస్వామ్యంలో దాడులు, దౌర్జాన్యాలకు తావు లేదని మంచి పద్దతి కాదని హితువు చెప్పారు. మంత్రి హోదాలో ఉన్న మహేందర్‌రెడ్డి దిగజారుదు రాజకీయాలకు పాల్పడుతున్నాడని అన్నారు. ఎన్నికల్లో తాము రేవంత్‌రెడ్డి దగ్గర డబ్బులు తీసుకున్నామని ఎమ్మెల్యే ఆరోపించడం ఆయన దిగజారుదు రాజకీయాలకు నిదర్శనమన్నారు. గతంలో ఆయనను గెలిపించనప్పుడు తమకు ఎంత ఇచ్చాడో తెలిపితే బాగుంటుందన్నారు. రేవంత్‌రెడ్డి తమకు హైద్రాబాద్‌లో ప్లాట్ ఇప్పించాడని ఆరోపిస్తున్న ఎమ్మెల్యే నిరూపిస్తే ఆయనకు అదే ప్లాట్‌ను ఆయనకు రాసిచ్చేందుకు సిద్దంగా ఉన్నామని సవాల్ విసిరారు. కొడంగల్‌ను అభివృద్ది చేస్తావనే నమ్మకంతో గెలిపిస్తే 5 ఏళ్ళలో ఎలాంటి అభివృద్ది చేయకపోగా భూదందాలు, ఇసుక మాఫీయా, కమీషన్‌లు దండుకొని ఈ ప్రాంత అభివృద్ది నిరోధకుడిగా నిలిచావన్నారు. ఎలాంటి అభివృద్ది చేయకపోవడంతోనే ప్రజలు నిన్ను విశ్వసించడం లేదన్నారు. ఓటమి ఖాయమని తేలిపోవడంతోనే దౌర్జాన్యాలు, గుండాగిరిలకు పాల్పడుతు డబ్బుల పంపిణీకి తెరలేపారని ద్వజమెత్తారు. కొడంగల్ ప్రాంత ప్రజలు చాలా తెలివైన వారని, నీ గుండాగిరికి ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరని ఈ సారి ఎన్నికల్లో ప్రజలు నరేందర్‌రెడ్డికి గుణపాఠం చెప్పక తప్పదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరారం నర్సింహారెడ్డి, సంజీవ్‌రెడ్డి, కొడంగల్ నయ్యూం, ఎస్.ఎం.గౌసన్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఆసీఫ్‌ఖాన్, దాము, రాము తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం

**-రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి**



వికారాబాద్‌లో మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పి,నర్సింహారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాగసాన్‌పల్లి, నాగసాన్‌పల్లితండా యువకులు,

**కోట్‌పల్లి,నవంబరు 8, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కుట్రలు సాగవని వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పి,నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం నాడు వికారాబాద్‌లో మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అధ్వర్యంలో కోట్‌పల్లి మండల పరిధిలోని నాగసాన్‌పల్లి, నాగసాన్ పల్లితండాకు చెందిన యువకులను, దాదాపు 20, మందిపైగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేలకోట్లు కేసీఆర్ ప్రభుత్వం దోసుకుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగలు ఇవ్వకుండా ప్రతి గ్రామంలో మద్యం షాపులకు తెరలేపరాన్నారు. రైతులకు కొంత మందికి ఇంత వరకు రుణమాఫీ కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని గత కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయడం జరిగిందన్నారు. పేదల కోసం ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక మోసపూరితమైన పార్టీ అని నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాగసాన్‌పల్లి శ్రీనివాస్‌గౌడ్, సిరి, బాబునాయక్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటెస్తే కష్టాలు తప్పవు : జడ్‌పిటిసి ప్రమోదిని దేవి

**పెద్దేముల్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఈసారి కారు మనదే సర్కార్ మనదేనని వికారాబాద్ జడ్‌పిటిసి ప్రమోదిని దేవి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని రెగొండిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమోదిని దేవి మాట్లాడుతూ కాంగ్రెస్ మాయమాటలకు ప్రజలు మోసపొవద్దని, కాంగ్రెస్‌ను నమ్మితే రాష్ట్రం అంధకారం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ మాటలకు మోసపోతే గోస పడటం ఖాయమని, ఆలోచించి అభివృద్ధి వైపు నిలవాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకు బిఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్ళి బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైదర్, బిఆర్ఎస్ మహీళా కన్వీనర్ శకుంతల, సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్, సంజయ్యగౌడ్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



రెగొండిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంబిస్తున్న జడ్‌పిటిసి

### మహేశ్వరంలో 6 నామినేషన్లు దాఖలు

**-రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్**




మహేశ్వరంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తరుపున నామినేషన్ దాఖలు చేస్తున్న ఎంపిపి సునితా ఆంధ్యానాయక్, మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

**మహేశ్వరం, నవంబర్ 8(ప్రభతావార్త) :** అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బుధవారం మహేశ్వరంలో ఆరు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి సూరజ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నుండి లక్ష్మారెడ్డి 2 నామినేషన్లు, భారత రాష్ట్ర సమితి నుండి అభ్యర్థి తరుపున ఎంపిపి సునితా ఆంధ్యానాయక్ 1, స్వతంత్ర అభ్యర్థి కె.శ్రీకాంత్ 1, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నుండి డి. నర్సింహరెడ్డి, జై మహభారత్ పార్టీ నుండి హుమా అబ్బాసి 1, నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికార్లు వెల్లడించారు.

## నరేంద్ర మోడీకి నర్సింగరావు వినతి



ప్రధాని నరేంద్రమోదీకి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర ఆరెకటిక ట్రస్టు చైర్మన్ గౌలికార్ నర్సింగ్‌రావు

**వికారాబాద్,నవంబర్ 08, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో మంగళవారం జరిగిన భారతీయ జనతా పార్టీ, బీసీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులతో నరేంద్ర మోడి ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ ఇతర నాయకులు ఉన్నారు. ఆరెకటిక కులం తరఫున తెలంగాణ అరెకటిక ట్రస్ట్ చైర్మన్ గోలికార్ నర్సింగ్ రావు అరెకటిక కుల సమస్యలపై, అరెకటిక కులాన్ని ఎస్.సి జాబితాలో చేర్చాలని నరేంద్ర మోడీకి వినతి పత్రం అందచేశారు. అరెకటిక కులం భారత దేశంలో 14 రాష్ట్రాలలో ఎస్సి జాబితాలో ఉందని, దక్షిణ భారత దేశం లో పలు రాష్ట్రాలలోని బీహార్, గుజరాత్ ఇతర రాష్ట్రలో ని ఖటిక కులాన్ని ఎస్సి జాబితాలో చేర్చాలని వినతిపత్రంలో కోరారు. దీనికి ప్రధాన మంత్రి మోడి సానుకూలంగా స్పందించి, కుల అబివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నర్సింగ్‌రావు తెలిపారు. ఈ సంధర్భంగా నరేంద్ర మోడీ కి అరెకటిక ట్రస్ట్ కార్యవర్గం తరపున, అరెకటిక కులస్థుల తరపున గోలికార్ నర్సింగ్‌రావు ప్రేత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### బీసీల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న రోహిత్‌రెడ్డిని గెలిపించాలి

**-బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**



మాట్లాడుతున్న రాజ్‌కుమార్

**పెద్దేముల్, నవంబరు 8, ప్రభాతవార్త:** బీసీల శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషిచేస్తున్న పైలెట్ రోహిత్‌రెడ్డిని గెలిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ కందుకూరి పిలుపునిచ్చారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని గాజీపూర్, గొట్లపల్లి, ఇందూరు, ఆత్కూర్ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతు రోహిత్‌రెడ్డి బీసీలకు చేసిన సంక్షేమాలు వివరిస్తు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి పైలెట్ రోహిత్‌రెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. అందుకు రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకుర్, గాజీపూర్, ఆత్కూర్ సర్పంచ్‌లు వీరప్ప, శాంతప్ప, బీసీ సంఘం అధ్యక్షులు బసంత్‌కుమార్, శ్రవన్‌కుమార్, సోషల్‌మీడియా ఇంచార్జ్ బస్వరాజ్, నాయకులు రాము, దుబాయ్ వెంకట్, నరేష్‌గౌడ్, మహేష్, బాల్‌రాజ్, శ్రీనివాస్, నరేష్, మోహన్, సురేందర్, నవీన్ పాల్గొన్నారు.

## కొడంగల్‌లో మూడు నామినేషన్‌లు దాఖలు




బీజేపీ అభ్యర్థిగా బంటు రమేష్ తరపున సతీమణీ సౌజన్య నామినేషన్ పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**కొడంగల్,నవంబర్ 8ప్రభాతవార్త** కొడంగల్ అసెంబ్లీ-72 స్దానానికి మూడు నామినేన్‌లు అందుకోవడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియలో భాగంగా బుధవా రం స్వతంత్ర అభ ్యర్దులుగా కూర వెంకటయ్య, కొండెడి వెంకట్రాములతో పాటు బీజేపీ పార్టీ అభ్యర్దిగా బంటు రమేష్ తరపున ఆయన సతీమణీ బి.సౌజన్యలు నామినేషన్ పత్రాలను అందిం చడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్‌లు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాంమెహన్‌రెడ్డి

**దోమ.నవంబర్ 11 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ అమలు చేయబోతున్న 5 గ్యారంటీ పథకాల ద్వారా కాంగ్రెస్‌పార్టీ అదికారంలోకి రాబోతుందని పర్గి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్తి టి.రాంమెహన్‌రెడ్డి అన్నారు. బుదవారం నాడుదోమ మండలంలోని అయిదు గ్రామాల బిఆర్ఎస్ సర్పంచులు టి.రామెహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్‌ప్రభుత్వంతో ప్రజాప్రతినిదులు ప్రజలు విసిగిపోయారని అందుకు గాను కాంగ్రెస్ పార్టీలో చెరేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. మండలములోని బిఆర్ఎస్ సర్పంచులలో బోంపల్లి సర్పంచ్ సురేశ్, మైలారం సర్పంచ్ రాజునాయక్, దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్యసాగర్, గొడుగోనిపల్లి సర్పంచ్ అమృతమ్మఆంజనేయులు, కిష్టాపూర్ సర్పంచ్ సత్యమ్మనర్సిములు గ్రామస్తులు, తోపాటు దిర్సంపల్లి మాజిఎంపిటిసి హన్మనాయక్‌తన అనుచరులతో డిసిసి అద్యక్షులు రాంమెహన్‌రెడ్డి సమక్షములో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో దోమయంపిపి అనుసూయ, దోమమండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లయాదయ్య, డిసిసి కార్యదర్శి హన్మంతు, మాజిఅద్యక్షులు రాములునాయక్, రాఘువేందర్‌రెడ్డి, కావలి శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.

## పేదలకు అండదండ బిఆర్ఎస్

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి**

**కుల్కచర్ల నవంబర్ 08,ప్రభాతవార్త** పేదలకు అండదండగా ఉంటూ సహకారం అవదించేది కేవలం బిఆర్ఎస్ మాత్రమేనని కుల్కచర్ల మండల అద్యక్షుడు శేరి రాంరెడ్డి తెలిపారు. బుదవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని కుల్కచర్ల మండల కేంద్రం ప్యాటగడ, దళితవాడ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ ఇస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల తర్వాత ఇవ్వబోయే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అద్యక్షుడు బృంగి శ్రీశైలం, మాజి అద్యక్షుడు ఏదుల సత్యయ్య, మాజి ఎంపిటిసి మాలె కృష్ణయ్యగౌడ్, ప్రదాన కార్యదర్శి జెట్టిగల్ల వెంకటయ్య, వార్డు మెంబర్ లక్ష్మి వెంకట్ రాములు, మైనారిటి నాయకుడు హబీబ్, కటికె నరేష్, కాంగారి బాలకృష్ణ, పర్సపురం నారాయణ, ఏదుల రమేష్, కాంగారి ఆంజనేయులు, లొడ్డ నర్సిములు, నాగని బిచ్చన్న, చాపల నర్సిములు, చాకలి కృష్ణయ్య, శివ్వని బాబు, ఎస్ ఎల్లయ్య, బి.సత్యయ్య, జాని, ఎన్ మహేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.